క్లుప్తంగా

వర్షానికి దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన



వర్ని: మండలంలోని హుమ్నపూర్ గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను ఆదివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత్ పరిశీలించారు. బాధితులకు నష్టపరిహారం అందించేందుకే డివిజన్‌లో పర్యటించి, ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. అన్ని గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, బాధితులు స్థానిక అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తహసీల్దార్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



నందిపేట్(ఆర్మూర్): ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యసిబ్బంది తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో శనివారం మండలంలోని బాద్గుణ గ్రామంలో నందిపేట పీహెచ్‌సీ సిబ్బంది ఇంటింటికి సర్వే నిర్వహించారు. గ్రామంలో పరిసరాలను శుభ్రం చేయించారు. మండల వైద్యాధికారి ప్రవీణ్, సీహెచ్‌వో దేవన్న, సిబ్బంది పద్మావతి, సురేందర్, భాస్కర్, సుజాత, సతీష్, శ్రావణ్, మీనా, రాధిక, లక్ష్మి, ప్రమీల, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కుర్నాపల్లిలో శాకాహార ర్యాలీ



ఎడపల్లి(బోధన్): మండలం కుర్నాపల్లి గ్రామంలో ఆదివారం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శాకాహార ర్యాలీ, ఆనందా ధ్యాన జ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు పత్రీజీ వ్యక్తిగత సహాయకులు శ్రీ దామోదర మహాస్వామి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క మనిషి వారి జీవితంలో ధ్యానం చేసి శాకాహారం భుజించడం వల్ల ఆనందంగా జీవిస్తారు అన్నారు. మాస్టర్ సాయినాథ్, సాయి కృష్ణారెడ్డి, బొడ్డు దయానంద్, సుఖాల లక్ష్మణ్, నల్ల గంగారెడ్డి, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, మోహన్, యాదయ్య పాల్గొన్నారు.

ఖమ్మం వరద బాధితులకు బియ్యం తరలింపు



బోధన్‌టౌన్(బోధన్): ఖమ్మం వరద బాధితులకు బోధన్ రైస్‌మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 100 క్వింటాళ్ల బియ్యంను ఆదివారం లారీలో లోడ్ చేసిరం తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మాట్లాడారు. రైస్‌మిల్ అసోసియేషన్ సాంబిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ ఇనాని, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోయినొద్దీన్, నాగేశ్వర్‌రావ్, పీసీసీ డెలిగెట్ గంగాశంకర్, కౌన్సిలర్‌లు తూము శరత్‌రెడ్డి, ఇమ్రాన్, శ్రీకాంత్‌గౌడ్, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్‌చారీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శీల శంకర్, నాయకులు దాము, రామకృష్ణ, ఆదినారాయణ, తలారి నవీన్‌కుమార్, మందర్న రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే సహించం



వర్ని: కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి వారి అనుచరులు ఇబ్బంది పెడితే సహించమని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ నేతలు యూత్ కాంగ్రెస్ సభ్యత్వం చేస్తుంటే ఓర్చుకోలేని ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి వారిపై కేసులు పెట్టిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వెంటనే శ్రీనివాస్‌రెడ్డి తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

108 అంబులెన్సులో ప్రసవం

వేల్పూర్: మండలంలోని మోతె గ్రామానికి చెందిన గర్భిణి ప్రియాంకను ఆదివారం 108 అంబులెన్సులో ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు రావడంతో సిబ్బంది కాన్పు చేశారు. క్షేమంగా ఉన్న తల్లి, బిడ్డను ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాన్పు నిర్వహించిన 108 వైద్య సిబ్బంది పుష్ప, తిరుపతికి ప్రియాంక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



డొంకేశ్వర్‌లో సత్య గణపతికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బోధన్‌లోని మారుతి మందిర్‌లో..



బాల్కొండ మండల కేంద్రంలో..



ముప్కాల్ కేజీబీవీలో..

కొలువుదీరిన గణనాథులు



రెంజల్‌లో కొలువుదీరిన భారీ వినాయకుడు



నందిపేటలో 'కొబ్బరి కాయల వినాయకుడు'

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాథులు కొలువు దీరారు. అయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లోని వీధివీధినా స్థానిక యువజన కమిటీలు, కుల సంఘాలు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి, గణనాథులను ప్రతిష్ఠించారు. అలాగే ప్రజలందరూ తమ గృహాల్లోనూ ప్రత్యేక అలంకరణలు వేసి చిన్ని గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గణనాథులను వాహనాల్లో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అలాగే డొంకేశ్వర్‌లో ప్రసిద్ధి చెందిన సత్య (కట్టె) గణపతి కొలువుదీరింది. రామాలయంలో భద్రపరిచిన గణపతికి పూజలు నిర్వహించి ఊరేగింపుగా సత్య గంగవ్వ కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అర్చకులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డొంకేశ్వర్ మండలం తొండాకూర్ శివారులో సుమారు వందేళ్ల క్రితం స్వయంభూగా రాతి రూపంలో వెలిసిన గణపతికి ప్రజలు పూజలు నిర్వహించారు. రుద్రూర్ అంగడి బజార్ నవయుగ మండలి ఆధ్వర్యంలో గోల్డన్ జూబ్లి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అలాగే సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో 74 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి గణపతులను పంపిణీ చేశారు.



బోధన్‌లోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న సార్వజనిక్ కమిటీ సభ్యులు



బషీరాబాద్‌లో..



పోచంపల్లిలో..



రుద్రూర్ మండల కేంద్రంలో..



రుద్రూర్ మండలంలో అన్నదానం



రెంజల్‌లో వినాయకుడి విగ్రహంతో ఊరేగింపు నిర్వహిస్తున్న యువకులు



ఆర్మూర్‌లో మట్టి గణపతులను అందజేస్తున్న లయన్స్ సభ్యులు



కమ్మర్‌పల్లిలో..



ఆర్మూర్ మండలం గూండ్ల చెరువులో వినాయకులను నిమజ్జనం చేస్తున్న భక్తులు




నందిపేటలో గణనాథుడి ఊరేగింపు



ఆర్మూర్ పట్టణంలో..



రుద్రూర్‌లో..



వేల్పూర్‌లో అట్టతో తయారు చేసిన గణపతి



దుబాయ్‌లో వేల్పూర్ యువకుల ఆధ్వర్యంలో..

సీఎం, పీసీసీ అధ్యక్షుడిని కలిసిన జిల్లా నేతలు



హైదరాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో వినయ్‌రెడ్డి



మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రమేశ్‌రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న అన్వేష్‌రెడ్డి



మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వేణుగోపాల్‌యాదవ్

వేల్పూర్/ఆర్మూర్‌టౌన్/కమ్మర్‌పల్లి: ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మమహేష్‌కుమార్ గౌడ్‌ను,సీఎం రేవంత్‌రెడ్డిను హైదరాబాద్‌లోజిల్లా కాంగ్రెస్ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని సన్మానించి, కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కోదండ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్‌యాదవ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత



బోధన్: సాలూరలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంతో నష్టపోయిన బాధిత కుటుంబానికి ఆదివారం సాలూర ప్రభుత్వ పాఠశాల 2002–03 బ్యాచ్ విద్యార్థులు ఆర్థికసాయం అందించారు. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో ఆదివారం ఆర్మూర్ మండల ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానించారు. ఆర్మూర్ ఏడీసీసీ బస్వారెడ్డి, జయసింహ గౌడ్, నిత్యానందం, భరత్‌చంద్ర మల్లయ్య, ప్రవీణ్ పవార్, వేణు, మానస గణేష్, కాంతి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మేరు సంఘ భవనంలో ఆదివారం మేవా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కారించారు. సంఘ ప్రతినిధులు దికొండ కిషన్, రవినాథ్, లక్ష్మణ్, భాషిత సుందర్, నారాయణ, వినోద్, బసంత్, మేరు కులబంధువులు పాల్గొన్నారు.

గోవింద్‌పేట్‌లో ఉద్యోగులకు..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో ఆదివారం ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను వీడీసీ ఆధ్వర్యంలో సన్మానించారు. వీడీసీ చైర్మన్ సాయిరెడ్డి, సభ్యులు భోజన్న, సాయిరెడ్డి, ప్రతాప్, లస్మన్న, గంగాధర్, రమేష్, సాయిలు, వెంక గౌడ్, సాయిరాం, సాయన్న, మల్కన్న, యాల్ల రాజ్‌కుమార్, బండమీది గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అలుగు పారుతున్న గూండ్ల చెరువు



ఆర్మూర్‌టౌన్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణంతోపాటు మండలంలోని చెరువులు నిండు కుండలా దర్శనమిస్తున్నాయి. అలాగే పలు చెరువుల అలుగులు సైతం పారుతున్నాయి. మండలంలోని గూండ్ల చెరువు నిండి అలుగు పారుతోంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సేవా పురస్కారం ప్రదానం

బోధన్: సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ (వైజాగ్) వారి ఆధ్వర్యంలో ఆదివారం బోధన్‌కు చెందిన సమాజ సేవకులు కాట్రగడ్డ భారతికి 'సురా'సామాజిక సేవా పురస్కారం ప్రదానం చేశారు. రూ.25వేల నగదును అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు, ప్రముఖ సంఘ సేవకులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంబరాలు



రుద్రూర్: పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ కోటగిరిలో ఆదివారం గీత కార్మికులు సంబురాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. విఠల్ గౌడ్, శ్రీధర్ గౌడ్, పండరి గౌడ్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో కబడ్డీ పోటీలు



బాల్కొండ: ముప్కాల్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి బాల్కొండ బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీలను ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ ప్రారంభించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన బాలికలకు బహుమతులను అందజేశారు. కబడ్డీ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, పీడీలు రాజుకుమార్, ప్రసాద్, పీఈటీలు శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ నూతన పాసు పుస్తకాల అందజేత



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆదివారం సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి రైతులకు సొసైటీ నూతన పాస్ పుస్తకాలను అందజేశారు. ఇటీవల రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణ సౌకర్యం కల్పిస్తూ కేసీసీ పాసు పుస్తకాలను అందజేశారు. అనంతరం ఇటీవల ఇఫ్కో డైరెక్టర్‌గా నియమితులైన మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డిని సొసైటీ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. సొసైటీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, సీఈవో శ్యామ్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి



నందిపేటలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

నందిపేట్(ఆర్మూర్)/మాక్లూర్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. నందిపేట్, మాక్లూర్‌లలో ఆదివారం వారు 'బీసీ సదస్సు' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10న ఆర్మూర్‌లోని ఎమ్మార్ గార్డెన్స్‌లో బీసీల సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమగ్ర కులగణన చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తే అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ వెంటనే అమలు చేయాలన్నారు. సదస్సును ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	నరిపోదా శనివారం (తెలుగు) - 10.25, 2.00, 5.35, చిన్న కథ కాదు (తెలుగు) - 9.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (తెలుగు)- 11.00, 2.45, 6.30, 10.15
స్క్రీన్-3	చిన్న కథ కాదు - 12.00, 3.05, 6.10, ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ - 9.15
స్క్రీన్-4	సరిపోదా శనివారం- 11.30, 3.05, 6.40, 10.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40
స్క్రీన్-2	గబ్బర్‌సింగ్(తెలుగు)-10.30,1.30 4.30,7.30,10.30
స్క్రీన్-3	తంగలాన్(తెలుగు)-11.50 సరిపోతు శనివారం(తెలుగు)-3.10 6.45,10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45 గబ్బర్‌సింగ్(తెలుగు)-10.20
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45
స్క్రీన్-3	కాలం రాసిన కథలు(తెలుగు)-10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.10 నేను కీర్తన(తెలుగు)-4.25 ఆయ్(తెలుగు)-7.40 స్త్రీ-2(హిందీ)-10.45
స్క్రీన్-4	సీతారాం సిత్రాలు(తెలుగు)-9.40 సరిపోదా శనివారం(తెలుగు)-12.30 తంగలాన్(తెలుగు)-4.05 డిమోంటీకాలనీ-2(తెలుగు)-7.25,10.35
లలితామహాల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	తంగలాన్(తెలుగు)-11.00,2.15,6.00 గబ్బర్‌సింగ్(తెలుగు)- 9.15 (రాత్రి)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	గబ్బర్‌సింగ్(తెలుగు)-11.00, 2.15, 6.00 -మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.00

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	90,200
22 క్యారెట్స్	68,635		

- నిజామాబాద్ బిజినెస్

బస్సులు రాక ప్రయాణికుల పరేషాన్

వేల్పూర్: భీమ్‌గల్ నుంచి వేల్పూర్ మీదుగా ఆర్మూర్‌కు వచ్చే బస్సులు ఆదివారం ఉదయం రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రయాణికులు వాపోయారు. భీమ్‌గల్‌లో ప్రతిరోజు ఉద యం మొదటి బస్సు 4:45గం.లకు బయలు దేరి వేల్పూర్‌కు సుమారు 5:15గం.లకు చేరుకునేది. రెండవ బస్సు భీమ్‌గల్‌లో 5:30గం.లకు బయలుదేరి 6గం.లకు వేల్పూర్‌కు చేరుకునేది. ఈ రెండు బస్సులు సమయానికి రాకపోవడంతోపాటు, ప్రయివేటు వాహనాలు దొరకక ఇబ్బందులకు గురయ్యామని వారు వాపోయారు. బస్సులు రద్దయితే ముందస్తు సమాచారం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాస్థాయి యోగాపోటీల్లో ప్రతిభ

బోధన్: జిల్లా కేంద్రంలో ఇటీవల నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగా పోటీల్లో బోధన్ వాసులు ప్రతిభ కనబర్చారు. బోధన్‌లోని పతాంజలి ధ్యాన యోగా విజ్ఞాన కేంద్రం, గోశాల ఓం యోగా కేంద్రం నుంచి 5బంగారు పతకాలు, 3రజిత పతకాలు, 1 క్యాంస పతకాలు సాధించారు. మరో ఇద్దరు 4, 5 స్థానాల్లో గెలుపొంది తమ ప్రతిభను చాటారు. పతకాలు సాధించిన వారికి నిర్వాహకులు ఆదివారం సత్కరించారు. యోగా మాస్టర్లు మాధవి, గంగాధర్, ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.